RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 132 గురువారం మార్చి 6 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# కలెక్టరేట్ లో పిర్యాదు బీఎస్పీ పార్టీ



-అధికారుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ లో పిర్యాదు బీఎస్పీ పార్టీ

-నోటీసులిచ్చి గాలికొదిలేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

-నంబర్ 91లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ లేఔట్ ఏర్పాటు

-వత్తాసు పలుకుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

-అక్రమ లేఔట్ నిర్వాహకుల అండగా కంప్యూటర్ ఆపరేటర్

-ప్రభుత్వ అనుమతులు ఉన్నట్లు ప్రచారం

-ప్రభుత్వ అదాయానికి గండి

మనప్రజాప్రతినిధి//రాయికోడ్: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ నగ్వార్ గ్రామ శివారులో పామ్ ల్యాండ్ ల పేరుతో ప్లాట్లు విక్రయిస్తూ ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్న వారి పై రాయికోడ్ మండల అధికారులకు పిర్యాదు చేసిన నోటీసులిచ్చి గాలికొదిలేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బిఎస్పి పార్టీ జిల్లా కమిటీ నాయకులు బుధవారం కలెక్టరెట్ కార్యాలయం లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఎస్పి జిల్లా నాయకులు మాట్లాడుతూ రాయికోడ్ మండలం లోని నగ్వార్ శివారు లోని సర్వే నంబర్ 91లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ లేఔట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఎంపివో అంజలి దేవి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ 3 సార్లు నోటీసులు జారీ చేశారన్నారు. అనంతరం తగు చర్యలు తీసుకోవాల్సిన ఎంపిడివో ఎంఎం. షరీఫ్,ఎంపివో అంజలి దేవి, పంచాయతీ కార్యదర్శి సదరు అక్రమ లేఔట్ ను డిస్మెంటల్ చేయాల్సి ఉండగా మీనమెషాలు వేస్తూ నిర్వాహకులకు వత్తాసు పలుకుతున్న అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిదంగా అక్రమ లేఔట్ లో అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్నట్లు ప్రచారం చేస్తున్న నిర్వాహకుల మాటలతో అమాయకపు కొనుగోలు దారులు మోసపోవద్దని, ప్రభుత్వ ఆధాయానికి గండి పడుతోందనే ఉద్దేశంతో మండల అధికారులకు పిర్యాదు చేసిన తమ పార్టీ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్న అధికారులపై న్యాయబద్దంగా విషయాన్నీ వెలుగులోకి తెచ్చిన తమ పార్టీ నాయకులపై ఎంపిడివో కార్యాలయంలో కొన్ని గ్రామపంచాయతీలకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ జహీర్ ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు కంప్యూటర్ ఆపరేటర్ తన ఉద్యోగ రీత్యా నిర్లక్ష్యం చేయడంతో పాటు రియల్ ఎస్టేట్ దందాలో పాల్గొంటూ గతంలో నగ్వార్ గ్రామనికి చెందిన సర్వేనెంబర్ 79 కి సంబంధించిన భూమి అస్సలు పట్టాదారుని విషయంలో వేరే వ్యక్తి ఆధార్ కార్డ్ ను లింక్ చేపించి 5000 రూపాయలు రైతుబందును పంచుకోవడమే కాకుండా అక్రమ లేఔట్ నిర్వాహకులను అండగా ఉంటున్నాడని ఆరోపించారు. కంప్యూటర్ ఆపరేటర్ పై గతం లోను అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు.




